ఆంధ్రజ్యోతి
andhrajyothy.com
ఆదివారం ఉష్ణోగ్రత గరిష్ఠం 29.6, కనిష్ఠం 24.3
నిర్మల్
జిల్లా వార్తలు
6
సోమవారం 9 సెప్టెంబరు 2024





ముథోల్‌లో కొలువైన వివిధ రూపాల్లోని గణనాథులు



మట్టి విగ్రహాలను తయారు చేస్తున్న విద్యార్థులు



భైంసాలో ప్రతిష్ఠించిన భారీ వినాయక విగ్రహం

# ఏకదంతం బహురూపం!

• కొలువుదీరిన గణనాథులు • మండపాల వద్ద ప్రత్యేక పూజలు • జిల్లావ్యాప్తంగా పోలీసుల బందోబస్తు



భైంసా/ముథోల్, సెప్టెంబరు8: జిల్లావ్యాప్తంగా వీధివీధినా గణనాథులు కొలువుదీరారు. ఏకదంతాయ వక్రతుండాయ గౌరీ తనయాయ ధీమహి అంటూ మండల కేంద్రమైన ముథోల్‌తోపాటు మండలంలోని ఆయా గ్రామాల్లో వినాయక నవరాత్రోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ప్రజలు సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన మండపాల్లో కొలువుదీరిన బొజ్జ గణపయ్య ప్రతిమలు శనివారం తొలి పూజలందుకున్నాయి. శరణు శరణు లంబోదర అంటూ భక్తులు తమ ఇళ్లల్లో పూజలు నిర్వ హించారు. పలు ఆలయాల్లో భక్తులు ప్రత్యేకపూజలు చేశారు. గణపతి మాలాధార ణ దీక్షలు వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వినాయక మాలధారణ దీక్షలు ప్రారంభమయ్యాయి.

**• వేడుకగా ప్రారంభమైన వినాయక చవితి ఉత్సవాలు**

లంబోదరుడు దివి నుంచి భూమికేగి వచ్చాడు. ఊరూరా.. వాడవాడలా కొలువు దీరాడు. శనివారం వినాయక చవితి సందర్భంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు భైంసాలో ఘనంగా ప్రారంభమయ్యాయి. గణపతి మండపాలను నిర్వాహక సభ్యులు విద్యుద్దీపాలతో అందంగా అలంకరించి తీర్చిదిద్దారు. భైంసా, ముథోల్ ,బాసర తదితర ప్రాంతాల్లో 18కు పైగా అడుగుల గణనాథులను కొలువుదీర్చారు. ఈ వేడుకల్లో పర్యావరణ పరిరక్షణపై వివిధ సంఘాలు, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు పెద్దఎత్తున ప్రచారం చేపట్టడంతో మట్టి ప్రతిమలను అధి కంగానే ప్రతిష్ఠించారు. ఉదయం నుంచి సాయంత్రం వేళ వరకు ఆయా మండలిల సభ్యులు భాజభజంత్రీల మధ్య వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించేందుకు గా ను శోభాయాత్రంగా తరలించారు. మండపాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించారు. అనంతరం తీర్థప్రసాదాల వితరణను నిర్వహిం చారు. పట్టణ పరిధిలో 150పైగా వినాయక విగ్రహాల ప్రతిష్ఠాపనలు జరిగాయి.

**• భారీ పోలీసు బందోబస్తు**

వినాయక చవితి వేడుకలను పురస్కరించుకొని పట్టణ పరిధిలోని పోలీసు శాఖ భారీ బందోబస్తు చర్యలు చేపట్టింది. భైంసా ఏఎస్పీ అవినాష్‌కుమార్ నేతృత్వంలో భైంసాటౌన్ సీఐ రాజారెడ్డి బందోబస్తు ఏర్పాట్లుచేపట్టారు. డాగ్‌స్క్వాడ్, బాంబు స్క్వాడ్‌బృందాలు వినాయక మండలిల వద్ద తనిఖీలు చేపట్టాయి. ప్రధాన కూడళ్లు, ఆలయాలు, ప్రార్థన మందిరాలు, వివాదస్పద, సమస్యాత్మక ప్రాంతాల్లో 27 పోలీసుపికెట్లు ఏర్పాటు చేశారు. నాలుగు పెట్రోలింగ్ టీంలు పట్టణంలో నిరంతరం పర్యటిస్తూ బందోబస్తును పర్యవేక్షిస్తున్నాయి.

**• భక్తిశ్రద్ధలతో వినాయక చవితి పర్వదినం**

నిర్మల్: జిల్లాకేంద్రంలో శనివారం వినాయక చవితి పర్వదినాన్ని ప్రజ లు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఉదయం నుంచే భక్తుల కోలాహలం మధ్య వాడవాడలాగణనాథుల విగ్రహాలు కొలువుదీరాయి. ఊరేగింపుగా మండపాలకు తీసుకు వచ్చి విగ్రహ ప్రతిష్ఠాపన చేశారు. ప్రత్యేకపూజలు చేశారు. ఆయా ప్రాంత ప్రజలు ఆనందోత్సాహాలతో పాల్గొని, నవరాత్రి వేడుకలు నిర్వహిస్తున్నారు. మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్ వినాయకచవితి సందర్భంగా శనివారం వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో ప్రతిష్ఠించి కర్ర వినాయక విగ్రహాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలు సుఖశాంతులతో ఉండాలని గణేషుడిని ప్రార్థించారు. సంఘ అధ్యక్షుడు నరేష్, ప్రధాన కార్యదర్శిరామోజు సాయినాథ్, నగేష్, మారుతి పాల్గొన్నారు. అలాగే నిర్మల్ ప్రెస్‌క్లబ్‌లో శనివారం వినాయక చవితి పర్వదినం సందర్భంగా గణేష్ విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక విలేకరులు పాల్గొన్నారు.

**• మట్టి విగ్రహాలు తయారు చేసిన కస్తూర్బా విద్యార్థులు**

లక్ష్మణచాంద: పర్యావరణ హితాన్ని కాంక్షిస్తూ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థులు మట్టి విగ్రహాలను తయారుచేశారు. వీటి తయారీ ద్వారా భక్తి ఎంత ప్రధానమో భావి మానవాళి జీవిత కూడా అంతే ముఖ్యమనే సందేశమిచ్చారు. అందరూ మట్టి విగ్రహాలను పూజించి నిమజ్జనం చేయాలనే ప్రధాన ఉద్దేశ్యంతో ఈ విగ్రహాలను తయారు చేసినట్లు ఉపాధ్యాయులు తెలిపారు.

లోకేశ్వరం: మండల కేంద్రం లోకేశ్వరంతోపాటు పుస్పూర్, రాయపూర్ కాండ్లీ, అర్లి, గొడిసెరా, అబ్దుల్లాపూర్, ధర్మోరా, పంచగుడ, కిష్టాపూర్ ఆయా గ్రామాల్లో గణనాథులు కొలువుదీరాయి. ఈ సందర్భంగా నిర్వాహకులు మండపాలతో పాటు భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లను చేశారు. శనివారం ఉదయం నుంచి వినాయకుడికి పూజలు ప్రారంభమయ్యాయి.

సారంగాపూర్: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో శనివారం ఘనంగా వినాయక చవితి పండగను ఘనంగా జరుపుకున్నారు. గణేష్ మండపాల వద్ద నిర్వాహకులు ప్రత్యేక అలంకరణ చేశారు. గ్రామాల్లో పండుగ సందడి నెలకొంది.

---

## సంక్షిప్త సమాచారం



మంటలు అంటుకున్న సిలిండర్ ఇదే..

### సిలిండర్‌కు మంటలు

ముథోల్, సెప్టెంబరు 8: మండలంలోని చించాల గ్రామానికి చెందిన గట్టుపెల్లి సాగర అనే మహిళ ఆదివారం ఉదయం ఇంటిబయట సిలిండర్‌పై వంట చేస్తుండగా లీకేజీతో సిలిండర్‌కు ఒక్కసారిగా భారీగా మంటలు వచ్చాయి. దీంతో కుటుంబ సభ్యులు అంతా ఇంటికి దూరంగా పరుగులు తీశారు. పెద్ద శబ్దం రావటంతో చుట్టుపక్కల వారు వచ్చి మంటలు ఆర్పివేశారు. అప్పటికే సిలిండర్‌పై ఉన్నవంట పాత్ర వేడికి కొంతభాగం కరిగిపోయింది. ఇంటిబయట కరెంటు వైరింగ్ కాలిపోగా స్వల్పంగా ఇంటిభాగం పొగచూరింది. ఇంటిబయట వంట చేయడంతో పెను ప్రమాదం తప్పింది. అయితే ఈసిలిండర్ ఇటీవలే భైంసా గ్యాస్ ఏజెన్సీ నుంచి సిలిండర్ తెచ్చినట్లు బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు. సిలిండర్ లీకేజీతోనే ఈ ప్రమాదం జరిగిందని వారు పేర్కొన్నారు.

### నేడు జిల్లాకు చైతన్య యాత్ర

నిర్మల్, సెప్టెంబరు8: ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ నేతృత్వంలో నిర్వహిస్తున్న చైతన్య యాత్ర సోమవారం మధ్యాహ్నం 12గంటలకు జిల్లాకేంద్రానికి చేరుకుంటుందని ఉమ్మడి జిల్లాఫోరమ్ అధ్యక్షుడు కొట్టేశేఖర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పిస్తారని పేర్కొన్నారు. అనంతరం టీఎన్జీవో సంఘభవనంలో ఉద్యమకారులను ఉద్దేశించి ప్రసంగిస్తారని, ఉద్యమకారులు, సబ్బండ వర్గాలు, విద్యార్థులు, పెన్షనర్లు హాజరుకావాలని కోరారు.

### పండుగ వాతావరణంలో సభ్యత్వ నమోదు చేపట్టాలి : బీజేపీ

నిర్మల్, సెప్టెంబరు 8: జిల్లాలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో చేపట్టాలని జిల్లా అధ్యక్షుడు అంజుకుమార్ రెడ్డి కోరారు. ఆదివారం జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతీ సంయుక్త మోర్చా సభ్యులు ఇంటింటికీ వెళ్లి సభ్యత్వ సేకరణ చేయాలన్నారు. సభ్యత్వం స్వీకరించిన వారు వికసిత్ భారత్‌లో భాగస్వాములుగా అయ్యేందుకు మోటివేట్ చేయాలన్నారు. జిల్లాలో లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నా రు. సభ్యత్వం సేకరించి తెలంగాణలోనే అతిపెద్ద పార్టీగా ఆవిర్భవించేలా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ అయ్యన్నగారి భూమయ్య, నాయకులు రావుల రాంనాథ్, నారాయణరెడ్డి, సామ రాజేశ్వర్ రెడ్డి, మేడిసెమ్మె రాజు, తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న అంజుకుమార్ రెడ్డి

### పీసీసీ అధ్యక్షుడిని కలిసిన మైనారిటీ నాయకులు

నిర్మల్, సెప్టెంబరు 8: టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌ను శనివారం నిర్మల్ జిల్లా కాంగ్రెస్ మైనారిటీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. జిల్లా అధ్యక్షుడు జునైద్‌మెమన్, పట్టణ అధ్యక్షుడు మొహమ్మద్ అబ్దుల్ మతిన్, ప్రధాన కార్యదర్శి అల్తాఫ్ అహ్మద్, ఖిజార్ పాల్గొన్నారు.



మహేష్‌కుమార్ గౌడ్‌ను సన్మానిస్తున్న నాయకులు

### స్వర్ణ ప్రాజెక్టు ఒక గేటు ఎత్తివేత



ప్రాజెక్టు గేటు ద్వారా విడుదలవుతున్న నీరు

సారంగాపూర్, సెప్టెంబరు 8: మండలంలో గల స్వర్ణప్రాజెక్టు ఎగువ ప్రాంతమైన మహారాష్ట్రలో శనివారం రాత్రి కురిసిన భారీవర్షానికి స్వర్ణ ప్రాజెక్టులోకి భారీగా వరద నీరువచ్చి చేరింది. దీంతో ప్రాజెక్టు మొత్తం నీటి సామర్థ్యం 1183 అడుగులకు గాను 1183 అడుగుల వరదనీరు చేరడంతో ఆదివారం ఉదయం ప్రాజెక్టు ఒక గేటును ఎత్తి 1989 వేల క్యూ సెక్కుల నీటిని దిగువ ప్రాంతానికి వదిలిపెట్టారు. ప్రస్తుతం 1969 వేల క్యూసెక్కుల వరద నీరు ప్రాజెక్టులోకి వచ్చి చేరుతోంది. అలాగే స్వర్ణ వాగు పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సంబంధిత అధికారులు తెలిపారు. దీంతో పాటు స్వర్ణ వాగు పక్కన ఉన్నటువంటి పంట పొలాల్లోకి వరద నీరు వచ్చి చేరడంతో పంట పొలాలు నీట మునిగాయి. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. చెరువులు, కుంటలు వరద నీరుతో నిండిపోవడంతో పాటు పంట పొలాల్లోకి వరద నీరు వచేరింది.

### భారీ వర్షాలతో జరిగిన నష్టంపై

# అంచనాలు సిద్ధం చేయాలి

• బాధితులకు నష్ట పరిహారం అందేలా కృషి చేయాలి • అధికారులను ఆదేశించిన జిల్లా ప్రత్యేక అధికారి భవేష్‌మిశ్రా



మాట్లాడుతున్న జిల్లా ప్రత్యేకాధికారి భవేష్ మిశ్రా



సమావేశానికి హాజరైన ఆయా అధికారులు

నిర్మల్, సెప్టెంబరు 8: భారీవర్షాలు, వరదలతో దెబ్బతిన్న రహదారులు, బ్రిడ్జిలు, పంటలకు జరిగిన నష్టంపై అంచాలను సిద్ధం చేయాలని జిల్లా ప్రత్యేక అధికారి భవేష్‌మిశ్రా అధికారులను ఆదేశించారు. ఆదివారం కలెక్టర్ కార్యాలయసమావేశ మందిర ంలో ఇటీవల జిల్లాలో కురిసిన భారీవర్షాలు, వరదలతో దెబ్బతిన్న పంటలు, రహదారులను, నివాస గృహాలు, శాఖల వారీగా జరిగిన నష్టంపై కలెక్టర్ అభిలాష అభినవ్‌తో కలిసి ఆయన అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లాప్రత్యేక అధికారి మాట్లా డుతూ భారీవర్షాలు, వరదలతో జరిగిన నష్టంపై అంచనాలతో రిపోర్టులను తయారు చేయాలని ఆదేశించారు. భారీవరదలతో జిల్లాలో ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా కృషిచేసిన కలెక్టర్, జిల్లాయంత్రాంగాన్ని ఆయన అభినందించారు. పంటలు నష్టపోయిన రైతులకు, నివాస గృహాలు పాక్షికంగా, పూర్తిగా కూలిపోయిన బాధితులకు పూర్తి సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. శిథిలావస్థలో ఉన్న ఇంటిలో నివాసం ఉంటున్న వారిని వెంటనే ఖాళీచేయించాలని సూచించారు. రోడ్లు భవనాలు, పంచాయతీరాజ్ శాఖలకు సంబంధించి రహదారులు, బ్రిడ్జిలకు జరిగిన నష్టాన్ని పక్కాగా నమోదు చేసి రిపోర్టులను అందజేయాలని ఆదేశించారు. పాఠశాలలు, పంచా యతీ భవనాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ కార్యాలయాలకు తదితర వాటికి సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి జరిగిన నష్టం వివరాలు రిపోర్టులను అందజేయాలని సూచించారు. అనంతరం కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా భారీవర్షాలకు శాఖల వారీగా జరిగిన నష్టాన్ని వివరించారు. జిల్లాలో సెప్టెంబరు 1న 127 మిల్లీమీటర్లు, 2న 86 మి.మీ., 3న 90 మి.మీ., వర్షపాతం నమోదైందని తెలిపారు. భారీ వర్షాలు, వరదలతో కుభీర్, భైంసా, మామడ, కడెం, లక్ష్మణచాంద మండలాల్లో అధిక నష్టం జరిగిందని వివరించారు. జిల్లాలోని గడ్డెన్న వాగు, కడెం, స్వర్ణ ప్రాజెక్టులలో భారీ వరదలతో ఇన్‌ఫ్లో పెరగడంతో గేట్లు ఎత్తి దిగువకు నీ రును విడుదల చేయడం జరిగిందని వివరించారు. పరివాహక ప్రాంత గ్రామాల ప్రజలకు ముందస్తు సమాచారం అందించడంతో ఎలాంటి ఆస్తి, ప్రాణనష్టం జరగకుం డా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపా రు. జిల్లాలో భారీ వర్షాలతో 966 హెక్టార్లలో పాక్షికంగా వివిధ పంటలకు నష్టం జరిగిం దని, వ్యవసాయ శాఖ ద్వారా పూర్తి సమాచా రం సేకరించేలా చర్యలు తీసుకుంటామని వివరించారు. పంచాయతీరాజ్‌శాఖ 75 రహదారులు పాక్షికంగా దెబ్బతిన్నాయని తెలిపారు. అలాగే రోడ్లు భవనాల శాఖ 30 రహదారులకు వరదతో నష్టం వాటిల్లిందని తెలిపారు. భారీవర్షం నమోదైన మండలా ల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్లలో వర్షపునీరు చేరడంతో రోగులకు సమీప ఆసుపత్రులకు తరలించి వైద్య చికిత్సలను అందించడం జరిగిందని తెలిపారు. విద్యాశాఖ 117 పాఠశాలల్లో స్లాబ్ లీకే జీ, ప్రహరీ కూలీపోవడం జరిగిందన్నారు. అమ్మ ఆదర్శపాఠశాల కమిటీల ద్వారా చేపట్టిన పనులను ఇప్పటి వరకు 75శాతం పూర్తి చేయడం జరిగిందని, మిగిలిన పను లను వెంటనే పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నిర్మల్, భైంసా, ఖానాపూర్ మున్సిపాలిటీల పరిధిలో భారీ వర్షాలతో దెబ్బతిన్న సీసీ రోడ్లు, మురి కినీటి కాలువలు, నష్టం జరిగిన పురాతన భవనాలు, తదితర అంశాలను వివరించారు. విద్యుత్ శాఖ ద్వారా భారీ వర్షాలతో 83 పోల్స్ నష్టం జరిగితే ఇప్పటి వరకు 63 పోల్స్‌ను సరిచేసి నిరంతరం విద్యుత్ సరఫరా చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా లో భారీవర్షాలతో శాఖల వారీగా జరిగిన నష్టాన్ని క్షేత్రస్థాయిలో సర్వేచేపట్టి అంచనాలతో పూర్తి నివేదికను సిద్ధం చేసిప్రభుత్వానికి సమర్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ ప్రత్యేక అధికారికి వివరించారు. అంతకుముందు భారీవర్షా ల తో దెబ్బతిన్న రహదారులు, డ్రైనేజీలు, బ్రిడ్జిలు, నివాస గృహాలకు సంబంధించిన ఫోటో ఎగ్జిబిషన్‌ను జిల్లాప్రత్యేక అధికారి, కలెక్టర్ తిలకించా రు. సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్‌కుమార్, డీఆర్వో భుజంగరావు, ఆర్డీవోలు రత్న కళ్యాణి, కోమల్‌రెడ్డి, వివిధశాఖల జిల్లా అధికారులు ఉన్నారు.



వర్షాలకు దెబ్బతిన్న రహదారులు, డ్రైనేజీలు, బ్రిడ్జిలు, నివాస గృహాలను ఫొటోల ద్వారా అధికారికి వివరిస్తున్న కలెక్టర్



బాధితులతో మాట్లాడుతూ వివరాలు సేకరిస్తున్న అధికారులు

### రాచాపూర్‌లో అధికారుల పర్యటన

లక్ష్మణచాంద, సెప్టెంబరు 8: మండలంలోని రాచాపూర్ గ్రామంలో ఆదివారం కలెక్టర్ అభిలాష అభినవ్, జిల్లా ప్రత్యేకాధికారి భవేష్‌మిశ్రా, ఇతర శాఖల అధికారులు పర్యటించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కూలిపోయిన ఇళ్ల పరిస్థితిని పరిశీలించారు. క్షేత్రస్థాయిలో పర్యటించిన ఆమె స్థానికులను కలిసి అధిక వర్షాల వలన కలిగిన నష్టానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. నష్టానికి సంబంధించిన పూర్తి నివేదికను రూపొందించాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో ఆమె వెంట అడిషనల్ కలెక్టర్ కిషోర్ కుమార్, జిల్లా నోడల్ ఆఫీసర్ భవేష్‌మిశ్రా, ఆర్డీవో రత్నకళ్యాణి, తహసీల్దార్ జానకి, అధికారులు ఉన్నారు.

### సమస్యల పరిష్కారానికి కృషి

భైంసా, సెప్టెంబరు8: నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో నెలకొని ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని ముథోల్ మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి వెల్లడించారు. పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో ఆదివారం లోకేశ్వరం మండలంలోని వివిధ గ్రామాల ప్రగతి పనులకు సంబంధించి ప్రభుత్వం నుంచి మంజూరైన ప్రొసీడింగ్ కాపీలను ఆయా గ్రామాల ప్రతినిధులకు అందించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రాధాన్యతను బట్టి దశలవారీగా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు చిత్తశుద్ధితో వ్యవహరిస్తున్నామని వివరించారు. ఇందులో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.



ప్రొసీడింగ్ కాపీలను అందచేస్తున్న మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి

# కోరిన కోరికలు తీర్చే భోసి కర్ర వినాయకుడు


● వినాయకుడిని ప్రతిష్ఠించే మహాదేవుడి ఆలయం

- భోసి గ్రామంలో మరో కానిపాక వరసిద్ధి వినాయకుడు
- 61 ఏళ్లుగా కర్ర వినాయకుడికి పూజలు
- పర్యావరణ పరిరక్షకులుగా భోసి గ్రామ ప్రజలు
- రాష్ట్రంలోనే భోసి గ్రామం ప్రథమం


● భోసిలో కొలువుదీరిన వరసిద్ధి వినాయకుడు

## భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నాం..

: పసుల నాగనాథ్, ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు



దూరపు ప్రాంతాల నుంచి మహారాష్ట్ర ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, ఉమ్మడి ఆదిలాబాద్, వివిధ జిల్లాల నుంచి శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారిని దర్శించుకునేందుకు వేల సంఖ్యలో భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని రకాల ఏర్పాటు చేస్తున్నాం. ప్రతి రోజు గ్రామంలోని యువకులు కాని ప్రభుత్వ ఉద్యోగులు గ్రామంలోని ఇంటికో మనిషి స్వామి వారి ఆలయ ప్రాంగణంలో ఉండి ఎప్పటికప్పుడు ఏర్పాట్లను పరిశీలిస్తారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు మంచి నీరు, పులిహోర, లడ్డూ ప్రసాదం, అన్నదాన కార్యక్రమం ప్రతిరోజూ నిర్వహిస్తాం.

తానూర్, సెప్టెంబర్ 8: నిర్మల్ జిల్లా తానూర్ మండలంలోని భోసి గ్రామంలో 61ఏళ్లుగా ఒకే కర్ర వినాయకుడి విగ్రహ ప్రతిష్ఠాపన ఏర్పాటు చేసి ఐక్యతతో ఆధ్యాత్మికతతో మారు పేరుగా భోసి గ్రామ ప్రజలు నిలుస్తున్నారు. 11 రోజులు కర్ర వినాయకుడిని ప్రతిష్ఠించి అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. గ్రామంలోని యువకులు 11 రోజులు స్వామి వారి మాలాధారణ చేసి నియమనిష్టలతో స్వామి సన్నిధానంలో సేవలో నిమగ్నమవుతారు. కానిపాకంలోని వినాయకుడు శ్రీ వరసిద్ధిగా వినాయకుడి దర్శనం ఇస్తే.. గణేషుని నవరాత్రుల్లో భోసి గ్రామంలో కర్ర గణపతిని దర్శించుకుంటే కానిపాక వినాయకున్ని దర్శించుకున్నంత భాగ్యం కలుగుతుందని భక్తులు భావిస్తారు. ముడుపు కడితే ఏడాది తిరిగే సరికి తాము కోరిన కోర్కెలు తీరుతున్నాయని చెబుతున్నారు.

### విగ్రహ ప్రతిష్ఠాపన ఇలా..

నిర్మల్ పట్టణానికి చెందిన పాలకొండ గుండాజీ ఈ వినాయకున్ని కర్రతో తయారు చేశారు. ఎంతో నియమనిష్టలతో శాస్త్రోక్తంగా ప్రతిష్ఠాపన చేయడంతో ఈ కర్ర వినాయకుడికి మహిమలు ఎక్కువ అని భక్తులు చెబుతున్నారు. భోసి గ్రామ పెద్దలు తేదీ 31-08-1963 (భద్రపద శుద్ధ చతుర్థి) వినాయక చవితి రోజు నుంచి ప్రతి సంత్సరం విగ్రహ ప్రతిష్ఠాపన చేస్తున్నారు. ఈ సంవత్సరంతో 59 సంవత్సారాలు కావస్తోంది. మహారాష్ట్రలోని పాలజ్, చిక్లీ కర్ర వినాయకుడు, భోసి గ్రామంలో ప్రతిష్ఠించే కర్ర వినాయకున్ని తయారు చేసిన వారు ఒక్కరే. భోసి కర్ర వినాయకున్ని అప్పటి పెద్దలు రూ.51చెల్లించి తీసుకువచ్చారు. కర్ర వినాయకున్ని ప్రతిష్ఠించినప్పటి నుంచి గ్రామాభివృద్ధితో పాటు గ్రామంలోని యువకులు దాదాపు 200వరకు ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతున్నారు. మరికొందరు న్యాయవాద వృత్తిలో, పోలీసు విభాగంలో, ఇండియన్ ఆర్మీలో విద్యార్థులు ఉత్తమ ర్యాంకులను సాధిస్తున్నారని గ్రామస్థులు చెబుతున్నారు.

### 11 రోజుల పాటు వినాయక ఉత్సవాలు..

గ్రామంలో ఒకే కర్ర గణపతి విగ్రహం ప్రతిష్ఠించిన నుంచి ఉత్సవాల సమయంలో 11 రోజుల పాటు ఆలయంలో దత్తత్రేయ స్వామి నామస్మరణతో సప్తాహం కార్యక్రమం కొనసాగుతోంది. ప్రతి రోజూ బ్రహ్మ ముహుర్తాన స్వామి వారి కాకడ హారతి, ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈ హారతి కార్యక్రమానికి తానూర్ మండల వాసులతో పాటు వివిధ దూర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొంటారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో స్వామి వారి అభిషేకానికి పేర్లు నమోదు చేసుకున్న దంపతులకు స్వామి వారికి అభిషేక పూజలు చేసుకునే సౌకర్యం కల్పిస్తారు. మధ్యాహ్నం గీత ప్రవచనం, రాత్రి కీర్తనల ప్రవచనాలు, జాగరణలు, భజనల కార్యక్రమాలతో పాటు తానూర్, ముధోల్, భైంసా కుంటాల, లోకేశ్వరం, నిర్మల్, నిజమాబాద్ పాఠశాల విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

### నిమజ్జనోత్సవం ఇలా..

నిమజ్జనోత్సవంలో భాగంగా ఆఖరి రోజు స్వామి వారి లడ్డూ వేలం పాట నిర్వహిస్తారు. ఆ తర్వాత మహాన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు. సాయంత్రం 4 గంటల ప్రాంతంలో స్వామి వారికి ప్రత్యేకంగా తయారు చేసిన రథంపై ఉంచి గ్రామంలోని ప్రధాన వీధుల గుండా శోభాయాత్ర నిర్వహిస్తారు. ఈ శోభయాత్ర 1963 నుంచి ఇప్పటి వరకు రథానికి ముందు గ్రామ యువకులు, మహిళలు, చిన్నారులు, కోలాటం గణేషుని భక్తి గీతాలను ఆలపిస్తారు. ఇప్పటి వరకు ఎలాంటి ఎలక్ట్రానిక్ డీజే సిస్టం పెట్టలేదు. కర్ర వినాయకునితో పాటు నిమజ్జనం చేసేందుకు చిన్న గణపతి విగ్రహాన్ని పెడతారు. నిమజ్జనం రోజున కర్ర గణపతి విగ్రహంపై నీటిని చల్లి, చిన్న గణపతిని నిమజ్జనం చేస్తారు. ఆ తర్వాత మహాదేవుని మందిరంలో భద్రపరుస్తారు.

## అండగా మేముంటాం

● కోదండరాం, ఎమ్మెల్సీ

విద్యార్థుల ఆందోళనపై ఎమ్మెల్సీ కోదండరాం స్పందిస్తూ ఒక వీడియోను విడుదల చేశారు. రాష్ట్రంలోని గ్రామీణ విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ట్రిపుల్ ఐటీని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. విద్యార్థులు ఆందోళన చెందవద్దని, సమస్యల పరిష్కారం కోసం అండగా ఉంటామని ట్రిపుల్ ఐటీలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థులు చెబుతున్నట్లు రెగ్యులర్ వైస్‌చాన్సలర్‌తోపాటు ఇతర సమస్యన్నింటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. తమ పార్టీ నాయకులను యూనివర్సిటీకి పంపించి పూర్తి వివరాలు తెలుసుకుంటామని చెప్పారు.

### సోషల్ మీడియాలో హరీష్‌రావు స్పందన

విద్యార్థులు తమ నిరసన కార్యక్రమాల వీడియో, ఫొటోలను సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నారు. విద్యార్థుల ఆందోళన గురించి తెలుసుకున్న మాజీ మంత్రి బీఆర్ఎస్ పార్టీ కీలక నాయకులు హరీశ్‌రావు స్పందించారు. కాంగ్రెస్ పాలనలో విద్యావ్యవస్థ భ్రష్టుపట్టి పోయిందనడానికి బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థుల ఆందోళననే నిదర్శనమని వ్యాఖ్యానించారు. అధికారుల నిర్లక్ష్యం వల్లే ట్రిపుల్ ఐటీ విద్యార్థులు రోడ్డెక్కాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. పూర్తి స్థాయిలో వైస్ చాన్సలర్‌ను నియమించి నిధుల గోల్‌మాల్‌పై విచారణ జరిపించాలని, మెస్ కాంట్రాక్టర్‌లపై పారదర్శకత పాటించాలని డిమాండ్ చేశారు.

# అట్టుడికిన ట్రిపుల్ ఐటీ

» క్యాంపస్‌లో కొనసాగుతున్న విద్యార్థుల ఆందోళన » ఐదో రోజుకు చేరిన నిరసన
» పండుగ, సెలవు దినాల్లోనూ కొనసాగింపు » ట్రిపుల్ ఐటీ వద్ద ముందస్తు భద్రతా ఏర్పాట్లు
» స్పందించిన ఎమ్మెల్సీ కోదండరాంరెడ్డి, ప్రతిపక్ష నేత నాయకులు హరీష్ రావు
» ట్రిపుల్ ఐటీ విషయమై హైదరాబాద్‌కు వెళ్లిన స్థానిక ఎమ్మెల్యే రామారావు పటేల్



యూనివర్సిటీ ప్రాంగణంలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

బాసర, సెప్టెంబరు 8: విద్యార్థుల ఆందోళనతో బాసర ఆర్జీయూకేటీ ట్రిపుల్ ఐటీ అట్టుడుకుతోంది. క్యాంపస్‌లో సమస్యల పరిష్కారం కోసం విద్యార్థుల చేపడుతున్న ఆందోళనలు కొనసాగుతున్నాయి. ఆదివారం నాటితో 5వ రోజుకు చేరుకున్నాయి. పండుగ, సెలవు రోజులు వచ్చినా విద్యార్థులు తమ నిరసన కార్యక్రమాలను ఆపడం లేదు. భారీ ర్యాలీ, ధర్నా, విద్యార్థుల నినాదాలతో యూనివర్సిటీ ప్రాంగణమంతా ప్రతిధ్వనిస్తుంది. 2 వేలకు పైగా మంది విద్యార్థులు నిరసనల్లో పాల్గొంటున్నారు. ఇంకా ఉధృతం చేసేందుకు విద్యార్థులు కార్యాచరణ చేపడుతున్నారు. మొత్తం 9వేల మంది విద్యార్థులుండగా మిగితా విద్యార్థులు కూడా నిరసనలో పాల్గొనే విధంగా సోషల్ మీడియాలో ప్రచారం చేసుకుంటున్నారు.

### వీసీ రాజీనామా చేయాల్సిందే..

విద్యార్థులు మొదట 17 అంశాల ప్రధాన డిమాండ్‌తో ఆందోళన మొదలు పెట్టారు. ఆ తర్వాత ప్రతికూల పరిస్థితులు తలెత్తడంతో ఇప్పుడు వైస్ చాన్సలర్ రాజీనామా చేయాల్సిందే అంటూ నినాదాలిస్తున్నారు. సమస్యల పరిష్కారం కోసం పట్టించుకోని వైస్‌చాన్సలర్‌ను వెంటనే తప్పించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఐదు రోజుల నుంచి ఆందోళనలు చేస్తున్న తమ బాధలు వినేవారు లేరని, మూడు, నాలుగు రోజుల తర్వాత క్యాంపస్‌కు వచ్చిన వైస్‌చాన్సలర్ ఇప్పటివరకు తమతో చర్చలు జరపకపోవడం దారుణమని అన్నారు. విద్యార్థుల కోసం ఉన్న వైస్ చాన్సలర్ విద్యార్థుల సమస్యలు పట్టించుకోకపోతే ఇక ఆయన ఎందుకని ప్రశ్నించారు.

## హైదరాబాద్‌కు వెళ్లిన ముథోల్ ఎమ్మెల్యే

ట్రిపుల్ ఐటీలో విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో ఆదివారం ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ హైదరాబాద్ వెళ్లినట్లు ఆ పార్టీ నాయకులు తెలిపారు. ట్రిపుల్ ఐటీ సమస్యలపై ఇది వరకే గడిచిన ఏడు నెలల కాలంలో రెండు సార్లు అసెంబ్లీలో ఎమ్మెల్యే రామారావు పటేల్ మాట్లాడిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని, అందుకే సీఎం దృష్టికి ఇక్కడి పరిస్థితులను తెలియజేసేందుకు ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ హైదరాబాద్ వెళ్లారని తెలిపారు.

### పట్టించుకోని వైస్ చాన్స్‌లర్

గత కొన్నిరోజుల నుంచి విద్యార్థులు ఆరోపిస్తున్నట్లుగా ఇన్‌చార్జీ వైస్‌చాన్సలర్ తీరు కన్పిస్తోంది. వందలాది మంది విద్యార్థులు సమస్యల పరిష్కారం కోసం రోడ్డెక్కితే వారితో మాట్లాడి శాంతింప జేయాల్సిన అధికార యంత్రాంగం ట్రిపుల్ ఐటీలో కనిపించడం లేదు. అగ్నికి ఆజ్యం పోసినట్లు విద్యార్థులను రెచ్చగొడుతున్నారు కానీ వారిని శాంతింపజేయడం లేదు. విద్యార్థులు ఆందోళన చేస్తుంటే 4వ రోజు శనివారం సా యంత్రం ఇన్‌చార్జీ వైస్ చాన్సలర్ వెంకటరమణ క్యాంపస్‌కు చేరుకున్నారు. ఆదివారం యూనివర్సిటీలో ఉన్నప్ప టికి మరో పక్క విద్యార్థులు పెద్దఎత్తున నిరసన కార్యక్ర మాలను కొనసాగించారు. కొంతమంది విద్యార్థులను పిలిపించుకొని వారి సమస్యలను తెలుసుకునే ప్రయత్నం ఇక్కడ కొరవడింది. దీంతో విద్యార్థులు మరింత ఆగ్రహా నికి లోనై వైస్ చాన్సలర్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ సోషల్ మీడియాలో ప్రచారం నిర్వహిస్తున్నారు. అయితే అధికారులు మాత్రం కొంత మంది విద్యార్థులు మాత్రం కావాలని ఆందోళన చేస్తున్నారంటూ సీరియస్‌గా తీసుకోవడం లేదు.

● ప్రధాన గేటు వద్ద పోలీసుల భారీ భద్రత





ట్రిపుల్ ఐటీ ప్రధాన గేటు వద్ద విద్యార్థుల ధర్నా


మాట్లాడుతున్న విద్యార్థులు


ప్రధాన గేటును ముట్టడించిన విద్యార్థులు


భైంసాలో నిమజ్జనోత్సవ పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆర్యవైశ్య గణేష్ మండలి సభ్యులు

## ఘనంగా గణనాథుల నిమజ్జనోత్సవం

భైంసా, సెప్టెంబరు8: పట్టణంలోని ఆయా ప్రాంతాలకు చెందినవారు తమ నివాస గృహాల్లో ప్రతిష్ఠించిన గణనాథులను ఆదివారం స్థానిక గడ్డెన్నవాగు ప్రాజెక్టులో నిమజ్జనం చేశారు. ఉదయం వేళల్లో నివాస గృహాల్లో ప్రత్యేకపూజలు నిర్వహించి శోభయాత్ర ద్వారా తరలివచ్చి ప్రాజెక్టులో వినాయక విగ్రహాలను నిమజ్జనం నిర్వహించారు. ఆర్యవైశ్యమండలి సభ్యులు సంఘ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దర్బార్ శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి సాయినాథ్ గుజ్జల్‌వార్ నేతృత్వంలో బ్యాండ్ మేళాలతో భారీ శోభయాత్ర ద్వారా భక్తి గేయాలు ఆలపిస్తూ తరలివచ్చారు. ప్రాజెక్టు వద్ద పూజారులచే సామూహిక నిమజ్జనోత్సవపూజ కార్యక్రమం నిర్వహించిన అనంతరం నిమజ్జనం చేశారు. ప్రాజెక్టు వద్ద పట్టణ పోలీసులు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఉండేందుకుగాను బందోబస్తు చర్యలు చేపట్టారు.

## ఉచిత వైద్య శిబిరం

నిర్మల్, సెప్టెంబరు8: నిర్మల్ పట్టణం బంగల్‌పేట్ మహాలక్ష్మి వాడలో ఆదివారం విషజ్వరాల నివారణకు ఉచిత శిబిరం నిర్వహించారు. ఐఏపీ, ఐఎంఏ, ఏపీఐ ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరంలో సీజనల్ వ్యాధులు, నివారణపై ప్రజలకు అవగాహన కల్పించారు. పిల్లల ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సుమారు 200మంది పిల్లలు, పెద్దలు హాజరయ్యారు. వ్యాధి సోకిన వారికి పరీక్షలు జరిపి ఉచితంగా మందులు అందజేశారు. ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ మురళీధర్, పిల్లల వైద్యులు అప్పాల చక్రధారి, జనరల్ ఫిజిషన్స్ దామెర రాములు, ముఖేష్, సి.రవి కుమార్, రణీత్, దయాకర్, సతీష్, గౌతమ్, వాసు, ప్రేమరాజ్, ల్యాబ్ టెక్ నేరెళ్ల హన్మంతు, కౌన్సిలర్ రమాదేవి, పద్మాకర్, అర్బన్ హెల్త్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

## 'ప్రమాద మృతుల కుటుంబాలకు బాసటగా నిలుస్తాం'

భైంసా. సెప్టెంబరు8: వివిధ ప్రమాదాలతో మృతి చెందిన కుటుంబాలను తమ ట్రస్టు ద్వారా అన్ని విధాలుగా ఆదుకుంటామని మోహన్‌రావ్ పాటిల్ ప్రజాట్రస్టు చైర్మన్ బోస్లే మోహన్‌రావ్ పాటిల్ వెల్లడించారు. ఆదివారం భైంసా మండలంలోని వానల్‌పాడ్ గ్రామంలో ఇటీవల విద్యుదాఘాతం బారినపడి మృతి చెందిన కదం బోజరామ్‌కుటుంబానికి ట్రస్టు ద్వారా రూ.10వేల ఆర్థిక సహాయాన్ని చెక్కు రూపంలో అందచేశారు. మృతుని కుటుంబీకులు ఉంటున్న గృహం దుస్థితితో ఉండటం మూలంగా ట్రస్టు ఆధ్వర్యంలో నివాసానికి అనువుగా సంబంధిత గృహన్ని తీర్చిదిద్ది బాధిత కుటుంబానికి అందిస్తామన్నారు. ఇందులో ముథోల్ మాజీ ఎంపీపీ సుభాష్ జాదవ్, బీజేపీ యువ ప్రతినిధి రామకృష్ణలతో పాటు వానల్‌పాడ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో ఆవు మృతి

కుంటాల, సెప్టెంబరు8: మండలంలోని సూర్యాపూర్ గ్రామానికి చెందిన లింగన్నకు చెందిన రైతు ఆవు ఆదివారం విద్యుత్ షాక్‌తో మృతిచెందింది మేతకు వెళ్లిన సమయంలో ఎరితింగ్ వైర్‌కు విద్యుత్ సరఫరా కావడంతో ఈప్రమాదం సంభవించినట్లు బాధితుడు పేర్కొన్నారు. మృతిచెందిన ఆవు విలువ రూ.50వేలు ఉంటుందని బాధిత రైతు పేర్కొంటున్నారు.

## సర్టిఫికెట్ల పరిశీలన

కుభీర్, సెప్టెంబరు8: కుభీర్‌లోని కేజీబీవీలో నాన్‌టీచింగ్ స్టాఫ్ పోస్టులకు దరఖాస్తుచేసుకున్న అభ్యర్థుల సర్టిఫికెట్లను సోమవారం పరిశీలించనున్నట్లు సెలక్షన్ కమిటీ ఆదివారం ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు తమ స్టడీ సర్టిఫికెట్ల మెమోలు, కుల, ఆదాయ, నివాసర ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ కార్డుతో 12గంటలకు ఎంపీడీవోకార్యాలయంలో హాజరు కావాలని తెలిపారు.

## ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

సోన్, సెప్టెంబరు8: మండలంలోని సోన్, కడ్తాల్, గంజాన్, కూచన్‌పెల్లి గ్రామాలను సోన్ సీఐ నవీన్‌కుమార్, సోన్ ఎస్సై గోపి సందర్శించారు. వినాయక నవరాత్రుల సందర్భంగా వినాయక మండపాల నిర్వాహకులతో వారు మాట్లాడారు. వినాయక ఉత్సవాలను, నిమజ్జనాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండపాల నిర్వాహకులు, యువత ఉన్నారు.

## అన్నదాతలు ఆందోళన వద్దు : ఎమ్మెల్యే బొజ్జు

ఉట్నూర్, సెప్టెంబరు 8: పంట రుణాలు మాఫీ కాలేదని అన్నదాతలు ఆందోళన చెందవద్దని, సాంకేతిక లోపాల కారణంగా కొందరికి కాలేదని, అందరికీ రుణమాఫీ అవుతుందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మబొజ్జుపటేల్ అన్నారు. ఆదివారం ఉట్నూర్ మండలంలోని నర్సాపూర్(బి), గండిగూడ గ్రామాలలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మబొజ్జు పటేల్ పర్యటించి రైతులతో మాట్లాడారు. ఇందులో ఎంపీడీవో రాంప్రసాద్, ఎంపీవో మహేష్‌కుమార్, వ్యవసాయ అధికారి రాథోడ్ గణేష్, తదితరులు పాల్గొన్నారు.

● రోగులకు అన్ని సౌకర్యాలు కల్పించేలా కృషి చేస్తా

**ఉట్నూర్:** ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీలున్న వైద్యులు, సిబ్బంది నియమించి రోగులకు మెరుగైన చికిత్సలు అందేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ అన్నారు. శనివారం ఉట్నూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో హాస్పిటల్ డెవలప్‌మెంట్ సొసైటీ మీటింగ్ నిర్వహించారు. ముందుగా రోగులకు అందిస్తున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలోని సమస్యలను వైద్యులతో సిబ్బందితో చర్చించారు.

● రుణమాఫీపై బీజేపీ, బీఆర్ఎస్‌ల తప్పుడు ప్రచారం

**ఇంద్రవెల్లి:** రుణమాఫీ విషయంలో రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని, వారికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ రైతులకు భరోసా ఇచ్చారు. ఆదివారం మండలంలోని దోడంద, గట్టేపల్లి, దుబ్బగూడ, గిన్నేరా, మర్కగూడ గ్రామాల్లో పర్యటించారు. అదేవిధంగా కేస్లాపూర్ నాగోబా ఆలయాన్ని సందర్శించారు. ఆ తర్వాత ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటల వివరలను రైతులతో మట్లాడి తెలుసుకున్నారు. అనంతరం గ్రామస్తులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

## పాముకాటుకు యువకుడి బలి

భీంపూర్, సెప్టెంబరు 8: పాముకాటుకు యువకుడు బలి అయిన సంఘటన మండలం పిప్పల్‌కోటిలో చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి.. గ్రామానికి చెందిన పెద్దింటి ప్రభాకర్(24) అనే యువకుడు ఈనెల 5న వ్యవసాయ పనుల మీద చేనులోకి వెళ్లాడు. పనులు చేస్తున్న క్రమంలో పాముకాటు వేసింది. పక్కనే ఉన్న శ్రీకాంత్‌కి విషయం తెలుపగా వెంటనే ఆదిలాబాద్ రిమ్స్‌కు తరలించారు. చికిత్స పొందుతూ శనివారం తెల్లవారు జామున మృతి చెందాడు. తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మహ్మద్ ఖలీం తెలిపారు.

## నిందితులను ఉరి తీయాలి : తుడుందెబ్బ

నార్నూర్, సెప్టెంబరు 8: జైనూర్ మండల ఆదివాసీ మహిళపై అత్యాచారయత్నం ఘటనకు సంబంధించి నిందితులను ఉరి తీయాలని ఉమ్మడి జిల్లా రాయి సెంటర్ ఆదివాసీ సంఘం నాయకులు అన్నారు. ఆదివారం మండలం మన్కపూర్ గ్రామం వద్ద ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆదివాసీ తెగలు తీర్మానం చేశాయి. ఈ సందర్భంగా మేస్రం దురుగు పటేల్ జిల్లా అధ్యక్షుడు, సార్మెడి రాయ్ సెంటర్ బుర్రా పోచయ్య తుడుందెబ్బ రాష్ట్ర కన్వీనర్‌లు మాట్లాడారు. ఇందులో కొడప నగేష్, కొటనాక్ విజయ్, పుర్కబాపురావు, దీపక్, పెందోర్ ఆడ శ్రీరామ్, మాణిక్‌రావు, కనక ప్రభాకర్, మేస్రం నాగోరావు, మేస్రం హన్మంతురావు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భీం, ఐలమ్మ విగ్రహాల ఆవిష్కరణ

తలమడుగు, సెప్టెంబరు 8: మండల కేంద్రంలో ఆదివాసీ హక్కుల కోసం పోరాడిన ఆదివాసీల ముద్దుబిడ్డ కొమురం భీమ్ రజకార్లతో పోరాడిన చాకలి ఐలమ్మల విగ్రహాలను ఏర్పాటు చేయడంతో ఆ విగ్రహాలను ఆదివారం ఎంపీ జినగేష్, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్, ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్, మాజీ మంత్రి జోగు రామన్న, మాజీ జడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి, ఆదివాసీ తుడుం దెబ్బ నాయకులు, బీసీ సంఘం నాయకులు జిల్లా రజక సంఘం నాయకులు పాల్గొని ఘనంగా ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీ నగేష్ మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం హక్కుల కోసం కొమురం భీమ్, చాకలి ఐలమ్మలు ఎంతో పోరాటం చేశారన్నారు. వారి హక్కుల సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. వారి పోరాటాల ఫలితంగానే నేడు ప్రతీ ఒక్కరికి వివిధ రంగాల్లో అవకాశాలు లభిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.

# దండాలయ్యా.. ఉండ్రాలయ్యా!

● వాడవాడలా కొలువుదీరిన బొజ్జ గణపయ్య ప్రతిమలు ● భక్తుల ప్రత్యేక పూజలు ● విభిన్నరూపాలలో గణనాథులు

ఇచ్చోడ, సెప్టెంబరు 8: ఆదిలాబాద్ జిల్లాలోని వాడవాడలో బొజ్జ గణపయ్య కొలువుదీరాడు. విద్యుత్ వెలుగులు.. ఆకట్టుకునే అలంకరణలతో ఏర్పాటు చేసిన మండపాల్లో గణేషుడికి ప్రతిమలను ప్రతిష్ఠించారు. నవరాత్రుల్లో భాగంగా శనివారం తీరొక్క పూలు, పండ్లు, పత్రులతో తొలిపూజలు అందుకున్నాడు లంబోధరుడు. వినాయక చవితిని పురస్కరించుకొని మండల కేంద్రం ఇచ్చోడతో పాటు పల్లెల్లో భక్తులు వివిధ ఆకృతుల్లో ఏకదంతుడిని ప్రతిష్ఠించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**నేరడిగొండ:** మండలవ్యాప్తంగా శనివారం వినాయక చవితి పండుగను ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లో గ్రామాభివృద్ధి కమిటీలు, యువజన, కుల సంఘాల ఆధ్వర్యంలో వినాయక ప్రతిమలను ప్రతిష్ఠించారు. ఎమ్మెల్యే అనిల్‌జాదవ్ నివాసంలో కుటుంబ సభ్యులతో కలిసి వేదపండితుడు ఏల్కుచి శ్రావణ్ కుమార్‌జోషి మంత్రోచ్ఛరణల మధ్య వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఆయా గ్రామాల్లో ఏకదంతుడి ప్రతిమలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు. నియోజకవర్గ ప్రజలకు పండగ శుభాకాంక్షలు తెలిపారు.

**భోథ్:** వినాయక చవితి సందర్భంగా శనివారం మండలంలో గణేష్ మండపాలలో ఘనంగా గణేష్ విగ్రహాలను ప్రతిష్ఠించారు. మండలంలోని పలు గ్రామాల్లో సైతం పండుగ వేడుకలను యువకులు జరుపుకోవడం జరిగింది. పోటీ పడి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహించారు. వాడవాడలా గణేష్ మండపాలతో నిండిపోయాయి. ఉదయం, సాయంత్రం పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కాగా, మండలంలోని సోనాల గ్రామ రామాలయంలో గత మూడు సంవత్సరాల కాలంగా మట్టితో తయారు చేసిన గణపతిని ప్రతిష్ఠాపన చేస్తున్నారు. పర్యావరణాన్ని పరిరక్షించాలన్న సందేశంతో ఈ గణపతిని తయారు చేసి ఏడు రోజులకు నిమజ్జనం గావిస్తామని నిర్వాహకులు పేర్కొన్నారు.



ఇచ్చోడలో హిందూ వాహిని ఉత్సవ సమితి ఆధ్వర్యంలోని గణేషుడు

**నార్నూర్:** నార్నూర్, గాదిగూడ మండల గ్రామ గ్రామాల్లో శనివారం ఘనంగా వినాయక చవితి పండుగను నిర్వహించారు.ఈసందర్భంగా ప్రాంత ప్రజలు గణపతి విగ్రహాలు ప్రతిష్ఠాపించారు. 11రోజుల పాటు ప్రత్యేక పూజలు చేసి అనంతరం విగ్రహాలను నిమగ్నం చేస్తారు.ఉమ్మడి మండలం లోకారి గాదిగూడ చిత్తగూడ మరేగావ్‌ఝురి కొలమా మేడిగూడ, మంకాపూర్, తాడిహత్నూర్, గంగాపూర్, తదితర గ్రామాల్లో ఉత్సవ కార్యక్రమాలు చేపట్టారు.



నేరడిగొండలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే అనిల్‌జాదవ్


**గుడిహత్నూర్ రూరల్:** వినాయక చవితి వేడుకలను శనివారం మండలవ్యాప్తంగా భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో నిర్వాహకులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపాల్లో వివిధ రకాల గణపతి విగ్రహాలను ప్రతిష్ఠించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహకులు గణపతి విగ్రహాలను ప్రత్యేక వాహనాలలో ఊరేగింపుగా మండపాల్లోకి తీసుకెళ్లారు. ఉదయం, సాయంత్రం పూజలు నిర్వహించి సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు.

**ఇంద్రవెల్లి:** మండలవ్యాప్తంగా వాడవాడలా గణనాథుల ప్రతిమలు కొలువు దీరాయి. ముస్తాబు చేసిన మండపాల్లో వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పోలీసులు ముందస్తుగా ప్రత్యేక అవగాహన సదస్సులు ఏర్పాటు చేశారు. మండల కేంద్రంలో గణనాథుడికి తొలి పూజ, మాజీ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ డోంగ్రే మారుతి పటేల్ ప్రత్యేక పూజలు చేశారు. ఇందులో చింతావర్ సంతోష్, మాజీ ఉప సర్పంచ్ గణేష్, తదితరులు పాల్గొన్నారు.


సోనాలలో పూజలు అందుకుంటున్న మట్టి గణపతి


ఇంద్రవెల్లిలో వినాయకుడి ప్రత్యేక పూజలు


గుడిహత్నూర్ మండలం తోషంలో పూజలు..


నార్నూర్‌లో గణనాథుడికి పూజలు

# సాత్నాల నదిలో పెరిగిన వరద ఉధృతి

● తప్పిన పెను ప్రమాదం ● అతికష్టం మీద బయట పడ్డ రైతులు ● ముందస్తు సమాచారం ఇవ్వలేదని అధికారుల పై ఆగ్రహం

జైనథ్ రూరల్, సెప్టెంబరు 8: మండలంలోని పెండల్‌వాడ గ్రామ సమీపంలో గల సాత్నాల నదిలో శనివారం ఎప్పటి లాగే పెండల్‌వాడ గ్రామ రైతులు తమ పొలం పనుల నిమిత్తం పంట పొలాలకు వెళ్తూ సాత్నాల నదిని దాటుతున్నారు. అయితే, మండలంలోని మధ్య తరహా ప్రాజెక్టు అయిన సాత్నాల ప్రాజెక్టు అధికారులు వరద ఉధృతి అధికం కావడంతో ప్రాజెక్టు రెండు గేట్లను తెరిచి వరదనీటిని దిగువకు వదిలారు. దీంతో పెండల్‌వాడ సమీపంలోని సాత్నాల నదిలో వరద ఉధృతి అధికం కావడంతో ఆరుగురు పెండల్‌వాడ గ్రామ రైతులు ఎడ్లబండితో సహా వరదలో చిక్కుకొని కొంత దూరం వరదలో కొట్టుకు పోయారు. పరిస్థితిని పరిశీలించిన పెండల్‌వాడ గ్రామ ప్రజలు ఎడ్లబండిని తాళ్ల సహాయంతో రైతులతో పాటు ఎడ్లను బయటకు తీశారు. వరదలో చిక్కుకున్న వారిలో పెండల్‌వాడకు చెందిన చుక్కబొట్ల నర్సింగ్, నాగుల అరుణ్, భవానే రమేష్‌తో పాటు మితగా రైతులున్నారు. ఈ సందర్భంగా పెండల్‌వాడ గ్రామ రైతులు మాట్లాడుతూ సాత్నాల ప్రాజెక్టు అధికారులు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా రాత్రింబవళ్లు వేళపాల లేకుండా అధికారులు నీటిని వదలడంతో ఇలాంటి కష్టం తప్పడం లేదన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ అధికారులపై చర్యలు తీసుకోవాలని పెండల్‌వాడ గ్రామ ప్రజలు, రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.


సాత్నాల నది వరదలో చిక్కుకున్న రైతులు

## అక్రమంగా తరలిస్తున్న గంజాయి పట్టివేత

ఇచ్చోడ, సెప్టెంబరు 8: మండలంలోని దుబాయ్‌పేట్ గ్రామ సమీపంలో 1.5 కిలోల గంజాయిని పట్టుకున్నట్లు సీఐ భీమేష్ తెలిపారు. దుబాయ్‌పేట గ్రామం వద్ద ఆదివారం నిర్వహించిన సాధారణ తనిఖీల్లో భాగంగా మధ్యాహ్నం పక్క సమాచారం మేరకు సిరికొండ మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన ఠాకూర్‌ప్రతాప్‌సింగ్ అనే వ్యక్తి వద్ద తనిఖీ చేయగా 1.5కిలోల ఎండు గంజాయి లభించింది. ఆయనను విచారించగా ఇంద్రవెల్లి మండలంకి చెందిన సునిల్ అనే వ్యక్తి వద్ద గంజాయిని తక్కువ ధరకు కొనుగోలు చేసి ఎక్కువ ధరకు అమ్ముటకు తన మోటార్ సైకిల్‌పై తీసుకొని వెళ్తుండగా దుబార్‌పేట్ బ్రిడ్జి కింద పట్టుకున్నారు. దాని విలువ రూ.38వేల వరకు ఉంటుంది. వెంటనే అతన్ని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఆయన పేర్కొన్నారు. ఎస్సై నరేష్, పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం

నేరడిగొండ, సెప్టెంబరు 8: మండలంలోని రోల్‌మామడ వద్ద ఆదివారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది స్థానికులు తెలిపిన ప్రకారం.. నిర్మల్ నుంచి ఆదిలాబాద్ వైపు వస్తున్న కారు జాతీయ రహదారిపై ఉన్న బ్రిడ్జిపై నుంచి కిందికి పడిపోయింది. దీంతో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురికి తీవ్ర గాయాల య్యాయి.కాగా స్థానికుల సహాయంతో వారిని ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి గురైన వారి వివరాలు తెలియాల్సి ఉంది.

ఆంధ్రజ్యోతి
andhrajyothy.com ఆదివారం ఉష్ణోగ్రత గరిష్ఠం 31.8, కనిష్ఠం 24.7
ఆదిలాబాద్ జిల్లా వార్తలు
3
సోమవారం 9 సెప్టెంబరు 2024

● జిల్లాలో డబుల్ బెడ్‌రూం ఇళ్లు



# 'డబుల్' ఆశలు.. గల్లంతేనా?

» జిల్లాలో నిరుపయోగంగా మారిన డబుల్ బెడ్ రూం ఇళ్లు
» లక్కీ డ్రా నిర్వహించి ఏడాదైనా.. ఇళ్లకు ఎదురుచూపులే!!
» ఇందిరమ్మ ఇళ్ల పథకానికి శ్రీకారం చుట్టిన రాష్ట్ర ప్రభుత్వం
» ప్రజాపాలనలో గృహలక్ష్మి దరఖాస్తులే అధికం
» జిల్లావ్యాప్తంగా మూడు విడతల కింద 3,860 ఇళ్ల మంజూరు

ఆదిలాబాద్, సెప్టెంబరు 8(ఆంధ్రజ్యోతి): జిల్లాలో గత ప్రభుత్వ హయాంలో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన డబుల్ బెడ్‌రూం ఇళ్ల ఆశలు గల్లంతవుతున్నాయి. గత ఏడేళ్లుగా కొనసాగుతున్న డబుల్‌బెడ్‌రూం ఇళ్ల పథకం జిల్లాలో అసంపూర్తిగానే మిగిలిపోయింది. ఏళ్ల తరబడి ఆగుతూ సాగిన ఈ పథకం లబ్ధిదారులకు అందకుండానే పోయింది. అర్హులైన నిరుపేదలకు డబుల్‌బెడ్‌రూం ఇంటిని నిర్మించి ఇస్తామని గత ప్రభుత్వం గొప్పలు చెప్పిన ఆశించిన స్థాయిలో అమలుకు నోచుకోలేదు. దీంతో లబ్ధిదారుల్లో తీవ్ర నిరాశ మిగిలింది. జిల్లాలో మూడు విడతల కింద 3,860 ఇళ్లు మంజూరు కాగా ఇందులో 3,381 మాత్రమే పరిపాలన అనుమతులు దక్కాయి. 3,098 ఇళ్లకు అధికారులు టెండర్లు పిలువగా 1,902 ఇళ్లకు మాత్రమే టెండర్లను ఖరారు చేశారు. దీంతో 1300 ఇళ్ల నిర్మాణాల పనులు మొదలైన కేవలం 518 ఇళ్ల నిర్మాణాలు మాత్రమే పూర్తయ్యాయి. మిగితా ఇళ్ల నిర్మాణాలు వివిధ దశల్లో కనిపిస్తున్నాయి. అసంపూర్తిగానే మిగిలిపోయిన డబుల్ బెడ్‌రూం ఇళ్లపై కొత్త ప్రభుత్వం ఇప్పటి వరకు స్పష్టతనివ్వక పోవడంతో అర్హులైన లబ్ధిదారులకు ఎదురుచూపులు తప్పడం లేదు. సరిపడా నిధులు మంజూరుకాక పోవడంతో జిల్లాలో డబుల్‌బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాల లక్ష్యం నెరవేరలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో లబ్ధిదారులు భారీ ఆశలు పెట్టుకుంటున్నారు. ఇప్పటికే నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిరుపయోగంగా మారి కనిపిస్తున్నాయి. అంతేకాకుండా బోథ్ నియోజకవర్గంలో మాత్రమే అక్కడక్కడ డబుల్ బెడ్‌రూం ఇళ్లను కేటాయించిన ఆదిలాబాద్, ఉట్నూర్‌లలో ఎక్కడ డబుల్‌బెడ్‌రూం ఇళ్లను కేటాయించిన దాఖలాలు లేవు. అయినప్పటికీ.. జిల్లా కొన్నిచోట్ల బలవంతంగా గృహ ప్రవేశాలు చేసిన లబ్ధిదారులు నివాసం ఉంటున్నారు. అధికారికంగా ఎప్పుడు కేటాయిస్తారోనని లబ్ధిదారులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

## ఎన్నికలకు ముందు హడావుడి

గత ప్రభుత్వ హయాంలో అసెంబ్లీ ఎన్నికలకు ముందు అధికారులు ఎంతో హడావుడి చేసిన ఆశించిన స్థాయిలో ఇళ్ల కేటాయింపు జరుగలేదు. ఆదిలాబాద్ మున్సిపల్ పరిధిలో దరఖాస్తులను స్వీకరించిన అధికారులు లక్కీ డ్రా ద్వారా 782 మంది లబ్ధిదారులను ఎంపిక చేశారు. కానీ ఇప్పటి వరకు ఏ ఒక్కరికి డబుల్‌బెడ్‌రూం ఇళ్లను కేటాయించ లేదు. ఎన్నికల సమయంలో కొంత మందికి ఇచ్చేందుకు ప్రయత్నించిన వ్యతిరేకత రావడంతో అధికారులు వెనుకడుగు వేశారు. దీంతో లబ్ధిదారుల్లో అయోమయం నెలకొంది. అసలు డబుల్‌బెడ్‌రూం ఇళ్లను కేటాయిస్తారా? లేదా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అలాగే కొత్త ప్రభుత్వం ఏర్పడడంతో మళ్లీ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. గతంలో ఎంపిక చేసిన లబ్ధిదారులకు ఇళ్లు కేటాయిస్తారా? లేదా? అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేసిన లబ్ధిదారులకు ఇళ్లను కేటాయించాలని డిమాండ్ చేస్తున్నారు. గతంలో ఎన్నో ధర్నాలు, నిరసనలు చేసిన ప్రయోజనమే కనిపించడం లేదు. జిల్లాకేంద్రంలోని కేఆర్‌కే కాలనీ, మావల, జైనథ్ మండలాల్లో వందలాది డబుల్‌బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాలు పూర్తయిన కేటాయించక పోవడంతో అసంపూర్తిగానే కనిపిస్తున్నాయి. ఏజెన్సీ మండలమైన ఉట్నూర్‌లో డబుల్ బెడ్‌రూం ఇళ్ల కేటాయింపునకు న్యాయపరమైన చిక్కులు ఎదురు కావడంతో అర్ధాంతరంగానే నిలిపి వేశారు. అంతేకాకుండా జిల్లాలోనరి ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనేతరులకు డబుల్ బెడ్‌రూం ఇళ్లను కేటాయించడం కష్టమేనన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

### ప్రభుత్వ ఆదేశాలు రాగానే కేటాయిస్తాం

: బసవేశ్వర, జిల్లా గృహ నిర్మాణ శాఖాధికారి, ఆదిలాబాద్

గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన డబుల్‌బెడ్‌రూం ప్రభుత్వ ఆదేశాలు రాగానే కేటాయిస్తాం. ఇండ్ల నిర్మాణం పూర్తయిన వసతులను కల్పించాల్సి ఉంది. విద్యుత్, నీటి వసతితో పాటు చిన్నపాటి మరమ్మత్తులు,రంగులు వేయాల్సి ఉంది.ఈ పనులను పూర్తి చేసి ఇప్పటికే ఎంపిక చేసిన లబ్ధిదారులకు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అందజేస్తాం. అలాగే ఇందిరమ్మ పథక అమలు పై పూర్తి స్థాయిలో విధి విధానాలు ఖరారు కాలేదు.ప్రభుత్వ ఆదేశాల ప్రకారమే పథక అమలును చేపడుతాం.ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇండ్ల కోసమే ఎక్కువగా దరఖాస్తులు వచ్చినట్లు తెలుస్తుంది.పథకాన్ని ప్రారంభించేందుకు ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటుంది. అర్హులైన వారందరికి ఇందిరమ్మ ఇంటిని నిర్మించి ఇచ్చేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నాం.

## ఇందిరమ్మ ఇళ్లపైనే ఆశలు

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో మళ్లీ ఇందిరమ్మ ఇండ్ల పై లబ్ధిదారులు ఆశలు పెట్టుకుంటున్నారు. ఇప్పటికే ఇందిరమ్మ ఇళ్లను కేటాయిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. అయితే, సొంతంగా స్థలాన్ని కలిగి ఉండి ఇంటి నిర్మాణం చేసుకునే వారికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అలాగే ఎస్సీ, ఎస్టీలకు రూ.6లక్షల ఆర్థిక సహాయాన్ని అందించాలని ప్రభుత్వం ప్రకటించింది. దీంతో ఇందిరమ్మ ఇళ్లు దక్కుతాయని పేదలు భారీ ఆశలు పెట్టుకుంటున్నారు. ఇందిరమ్మల ఇళ్లకు సంబంధించిన మార్గదర్శకాలను రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం చేసింది. అదేవిధంగా అధికారికంగా ప్రకటించక పోవడంతో కొంత ఆలస్యమవుతుంది. గత ప్రభుత్వ హయాంలో డబుల్‌బెడ్‌రూం ఇళ్ల నిర్మాణంపై తీవ్ర నిర్లక్ష్యం కనిపించింది. కానీ ఇందిరమ్మ ఇళ్ల పథక అమలులో వేగం పెంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తుంది. ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని పక్కాగా అమలు చేసేందుకు అవసరమైన చర్యలు చేపడుతోంది. ఇప్పటికే కొన్ని రకాల ఇందిరమ్మ ఇళ్ల నమునాలను సైతం సిద్ధం చేసినట్లు తెలుస్తుంది. త్వరలోనే ఇందిరమ్మ ఇళ్ల పథకానికి శ్రీకారం చుట్టే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. గతంలో మాదిరిగానే అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన ముందస్తు ఏర్పాట్లు చేస్తోంది.

## ఇందిరమ్మ ఇళ్లకు డిమాండ్

గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణ పథకం పూర్తిగా విఫలం కావడంతో ఇక ఇందిరమ్మ ఇండ్లకే డిమాండ్ కనిపిస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఇక ఇందిరమ్మ ఇళ్లు రావడం ఖాయమని అందరు భావిస్తున్నారు. ఇప్పటికే ఈ పథకానికి సంబంధించిన విధి విధానాలను రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తుంది. గృహలక్ష్మి పథకం కింద ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసేందుకు దరఖాస్తులను స్వీకరించారు. ప్రజాపాలన అభయాస్తం పేరిట దరఖాస్తులను స్వీకరించడంతో గృహలక్ష్మి పథకానికి సంబంధించిన దరఖాస్తులే అధికంగా వచ్చినట్లు సంబంధిత శాఖల అధికారులు పేర్కొంటున్నారు. ప్రభుత్వం అమలు చేయనున్న ఆరు గ్యారంటీలలో గృహలక్ష్మి పథకానికే ఎక్కువగా ప్రజలు దరఖాస్తు చేసుకోవడం గమనార్హం. వచ్చిన దరఖాస్తుల ఆధారంగా పథక అమలుకు ప్రభుత్వం సిద్ధమవుతున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే ప్రజాపాలన దరఖాస్తులను అధికారులు ఆన్‌లైన్ చేశారు. ఈ వివరాల ప్రకారమే గృహలక్ష్మి పథక అమలును చేపట్టేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. మొదట పూర్తిగా ఇళ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ పథకాన్ని అందించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తుంది. దశల వారీగా అర్హులైన వారందరికీ.. ఇంటి నిర్మాణం కోసం రూ.5 నుంచి రూ.6లక్షల వరకు నగదు సహాయాన్ని అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అయితే గత పది సంవత్సరాలుగా సొంతింటి కల కోసం ఎదురుచూస్తున్న వారందరు ఇందిరమ్మ ఇంటి కోసం దరఖాస్తు చేసుకోవడంతో గృహలక్ష్మి పథకానికి భారీ డిమాండ్ ఏర్పడుతుంది. అధికారులు, ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలు, మంత్రులు గ్రామాల్లో పర్యటించిన సమయంలో ప్రజలు ఎక్కువగా ఇందిరమ్మ ఇళ్ల పైననే ప్రశ్నించడం కనిపిస్తుంది.

---

## సంక్షిప్త సమాచారం

### సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి : ఎమ్మెల్యే

నేరడిగొండ, సెప్టెంబరు 8: పశు పోషకులు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో గల పశు వైద్యశాలలో మేకలు, గొర్రెలకు (పీపీఆర్) పారుడు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశు పోషకులు తమ మేకలు, గొర్రెలకు ఉచిత పారుడు వ్యాధి నివారణ మందులను వేయించాలని అన్నారు. గొర్రెలకు, మేకల సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకే పారుడు వ్యాధి నివారణ మందు అందజేయడం జరుగుతుందని పశుపోషకులు దగ్గరుండి మేకలు, గొర్రెలకు పీపీఆర్ టీకాలు వేయించుకోవాలన్నారు. ఇందులో డాక్టర్‌లు రాథోడ్ జీవన్, సుశీల్‌కుమార్, నాయకులు రవీందర్‌రెడ్డి, దేవేందర్ రెడ్డి, సురేందర్, మహేందర్‌రెడ్డి, ప్రతాప్ సింగ్, గులాబ్, లచ్చన్న, పండరి, పెంట వెంకటరమణ పాల్గొన్నారు

● పీజీహెచ్‌ఎలను నియమించాలని వినతి

**నేరడిగొండ:** ఏసీఎంవో పోస్టులో పీజీహెచ్‌ఎంలను నియమించాలని కోరుతూ ప్రభుత్వ ఉపాధ్యాయులు ఎమ్మెల్యే అనిల్‌జాదవ్‌ను ఆదివారం కలిశారు. ఈ మేరకు మండలకేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో అనిల్‌జాదవ్‌కు కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. విద్యా పర్యవేక్షణ కోసం రాష్ట్రంలోని అన్ని ఐటీడీఏలకు పీఎంఆర్‌సీని ఏర్పాటు చేసిన ప్రభుత్వం ఏసీఎంవో పోస్టును సృష్టించిందని, ఆ పోస్టులో పీజీహెచ్‌ఎంలను నియమించేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.

### అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలి : డీఎస్పీ

నార్నూర్, సెప్టెంబరు 8: ఉమ్మడి మండల ప్రాంత ప్రజలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని డీఎస్పీ నాగేందర్ అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని పోలీసుస్టేషన్‌లో ప్రాంత ఆదివాసీ సమాజ పెద్దల ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ జైనూర్ సంఘటనపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని, సోషల్ మీడియాలో ఎలాంటి రెచ్చగొట్టే పోస్టులు చేయరాదరని స్పష్టం చేశారు. ఇందులో సీఐ రహీంపాషా, గిరిజన సంఘ నాయకులు మేస్రం శేఖర్ తొడసం నాగోరావు మేస్రం రూప్‌దేవ్, ఉర్వేతే హన్మంతురావ్, దీపక్ పెందూర్, పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

---

# కొలువుదీరిన గణనాథులు

● జిల్లాలో విద్యుత్‌కాంతులతో విరాజిల్లుతున్న గణేషుడి మండపాలు ● ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు

ఆదిలాబాద్, సెప్టెంబరు 8: వినాయక చవితి పర్వదినాన్ని పురస్క రించుకొని జిల్లావ్యాప్తంగా భక్తులు శనివారం ఆయా మండపాల్లో గణనాథుల వి గ్రహాలను ప్రతిష్ఠించారు. వైభోపేతంగా కొలువుదీరిన గణనాథులకు భక్తులు ప్ర త్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున బ్యాండ్ మేళాలతో జిల్లాకేంద్రానికి వ చ్చిన ఆయా మండల, పట్టణ ప్రాంతంలోని వినాయక మండపాల భక్తులు విఘ్నేశ్వరున్ని ప్రత్యేక వాహనాల్లో తరలించారు. 'గణపతి బప్పా మోరియా తులచ వరిసీ నౌకరియా' అంటూ యువకులు కేరింతలు కొట్టారు. ఎంతో అంగరంగ వైభవంగా కొలువుదీరిన గణనాథుడికి 9రోజుల పాటు మండపాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఇదిలా ఉంటే 9రోజుల పాటు పూజలందుకునే గణనాథుని ప్రతిష్ఠించుకునే మండపాలకు భక్తులు, నిర్వాహకులు అలంకరించిన విద్యుత్‌కాంతులు జిల్లావ్యాప్తంగా ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. మరోపక్క భక్తులు కొలువుదీరిన గణనాథులను తిలకించేందుకు తండోప తండాలుగా తరలి వచ్చి ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కాగా జిల్లాకేంద్రంలో కుమార్ జనత గణేష్ మండలి ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన 52 అడుగుల భారీ వినాయకుడిని శనివారం ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే పాయల శంకర్‌లు దర్శించుకున్నారు. ముందుగా గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే, మాజీ మంత్రి జోగు రామన్న శాంతినగర్‌లోని తన నివాసంలో వినాయకుడిని ప్రతిష్ఠాపించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాయిబాబా టెంపుల్‌లో ప్రతిష్ఠాపించిన వినాయకుడికి జోగు రమాతో కలిసి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం రామన్న మాట్లాడుతూ వినాయక చవితి పర్వదినం సందర్భంగా జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. కాగా ప్రజాసేవ భవన్‌లో ప్రతిష్ఠించిన వినాయకుడిని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జీ కంది శ్రీనివాస్‌రెడ్డి తన సతీమణి సాయిమౌనారెడ్డితో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అతేకాకుండా విఘ్నేశ్వరుని అనుగ్రహంతో అన్నివిధాల శుభం చేకూరాలని, ప్రజలు సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు.



మట్టి వినాయకులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పాయల శంకర్

● మొదటిరోజు వినాయక నిమజ్జనం సందడి

**ఆదిలాబాద్:** గణేష్ నిమజ్జనాలను పట్టణ ప్రజలు భక్త శ్రద్ధలతో నిర్వహించారు. శనివారం ఇళ్లలో ప్రతిష్ఠించిన గణనాథులను సమీపంలోని చాందా(టి) వాగులో నిమజ్జనం చేశారు. ఉదయం నుంచే ప్రజలు పెద్దసంఖ్యలో తరలివచ్చా వెళ్లి రావయ్య గణపయ్య అంటూ నిమజ్జనం చేస్తూ కొలిచారు. వాగు వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు ముందస్తుగా బందోబస్తు నిర్వహించారు. నీటిలో ఎవరు దిగకుండా జలారులను అక్కడ పెట్టారు. పోలీసులు కూడా నీటిలో ఎ వరు దిగకుండా సూచనలు చేశారు.



కుమార్ జనత గణేష్ మండలి ఆధ్వర్యంలో కొలువుదీరిన గణనాథుడు





ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న కంది శ్రీనివాస్‌రెడ్డి, జోగు రామన్న దంపతులు



పట్టణంలో గణేషుడికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు



చాందా వాగులో గణనాథులను నిమజ్జనం చేస్తున్న భక్తులు

---

# చెస్ అండర్-11 జిల్లాస్థాయి ఎంపిక పోటీలు



చెస్ ఆడుతున్న విద్యార్థులు



పోటీలో పాల్గొన్న విద్యార్థులు

ఆదిలాబాద్, సెప్టెంబరు 8: ఆదిలాబాద్ జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లాకేంద్రంలోని శ్రీచైతన్య పాఠశాలలో అండర్-11 బాల బాలికల జిల్లాస్థాయి చెస్ ఎంపిక పోటీలు నిర్వహించారు. పోటీలను కన్వీనర్ పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ గౌడ్ పోటీల ఆర్గనైజర్ ఎన్. స్వామితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మనిషి తన జీవితంలో ఎదురయ్యే సవాళ్లను అధిగమించేందుకు చెస్ క్రీడ ఎంతగానో దోహదం చేస్తుందన్నారు. అంతేకాకుండా మైండ్ గేమ్ చెస్‌ను ప్రతీఒక్కరు చిన్నప్పటి నుంచే సాధన చేయాలన్నారు. గెలుపోటముతో సంబంధం లేకుండా క్రీడాస్ఫూర్తిని చాటి చక్కటి ప్రతిభతో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికవ్వాలని ఆయన ఆకాంక్షించారు. ఇందులో జిల్లా బాధ్యులు విఠల్‌రెడ్డి, నాందేవ్, జయశ్రీ, రాము, వినోద్, కృష్ణచైతన్య, తదితరులు పాల్గొన్నారు.